


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

మంగళవారం 14 అక్టోబరు 2025 పేజీలు 8





## కర్నూలులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'

**16న కర్నూలులో జరిగే భారీ సభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ రాక**

**హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్**

**ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు గొట్టిపాటి, జనార్ధన్ రెడ్డి, పయ్యావుల, నారాయణ, మండపల్లి**

**భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని అధికారులకు మంత్రులు ఆదేశం**

సూర్యప్రతినిధి, ఒంగోలు

కర్నూలుకు ఈనెల 16న ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభకు హాజరుకానున్నారు. సభ ఏర్పాట్లను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు సహచర మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాష్ట్ర నాయకులు కిలారు రాజేష్, సత్యనారాయణరాజు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, బివి వెంకట రాముడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నాయకులతో కలిసి వేదిక, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రధానమంత్రి సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని సూచించారు. అలాగే సభకు భారీగా తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్, తాగునీరు, భోజన సదుపాయాలు, రవాణా సౌకర్యాలు సమర్థవంతంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.

## మార్కెట్ యార్డు బలోపేతం దిశగా చర్యలు: మంత్రి స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ బోర్డు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యంగా చర్యలు చేపట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మార్కెట్ కమిటీలను బలోపేతం చేస్తూ క్షేత్ర స్థాయిలో రైతుల కు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం మూడు విడతలుగా ఆర్థిక సహాయం అందిస్తుందని ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు మేలు చేయాలని ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని రైతులు కూడా సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవాలని యాంత్రీకరణతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. సింగరాయకొండ, టంగుటూరులో

మిగతా 6లో

## అక్రమ మైనింగ్‌ను కట్టడి చేయాలి

**ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: గనుల శాఖ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన రాబడిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ పి.రాజాబాబు, గనుల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని తన చాంబరులో గనుల శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై జిల్లాలోని గనుల విస్తీర్ణం, వాటి రకాలు, లభిస్తున్న ఉపాధి, రవాణా, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, తదితర వివరాలుపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 432.94 కోట్ల రూపాయల రాబడి లక్ష్యంగా నిర్దేశించగా, సెప్టెంబర్, 2025 మాసాంతానికి 157.08 కోట్ల రూపాయలు రావడం జరిగిందని, అల్లాగే జిల్లాలో మేజర్, మైనర్ మైనింగ్ క్వారీలు వుండగా అందులో 144 క్వారీలు పనిచేస్తుండగా, 132 క్వారీలు పనిచేయడం లేదని గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలుపుతూ సంబంధిత వివరాలను సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గనుల శాఖ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయంపై నిరంతర

మిగతా 6లో

## విద్యార్థుల మృతి బాధాకరం

**షారోన్ మృతదేహం కోసం పది బోట్లు, ఆరు డ్రోన్లు, 10 మంది గజఈతగాళ్లతో గాలింపు**

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు: కలెక్టర్ వినోద్‌కుమార్**

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా పరిధిలో బీచ్‌ల వద్ద రాబోయే రోజుల్లో ఈ లాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఓడరేవు బీచ్‌లో సముద్రం అలలకు ఐదు మంది యువత మృతి చెందిన సంఘటనపై సోమవారం రాత్రి వాడరేవు బీచ్ వద్ద గాలింపు చర్యలను ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడుతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పరిధిలో ఉన్న బీచ్‌ల వద్ద రాబోయే రోజుల్లో ఈ లాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదివారం సాయంత్రం చీరాల మండలం బీచ్ ఓడరేవు వద్ద సముద్ర స్నానానికి వెళ్లిన ఐదు మంది ప్రాణాలు కోల్పోవడం విషయం తెలిసిందేనని తెలిపారు.



సోమవారం ఒక మృతదేహం దొరికిందని మిగిలిన ఒక్క మృతదేహాన్ని తీసుకురావటానికి రెవిన్యూ, అగ్నిమాపక, పోలీసు, మత్స్య శాఖల అధికారులు శ్రామిస్తున్నారని తెలిపారు. పది బోట్లు, 6 డ్రోన్ కెమెరాలు, 10 మంది గజ ఈతగాళ్ళు, 10 మంది

మిగతా 6లో

## 15న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 15వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలుకు రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు నగరంలోని రామ్ నగర్ 2వ లైన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9 గంటల నుండి 2 గంటలకు మాగుంట కార్యాలయం వద్ద పుట్టినరోజు సందర్భంగా మాగుంట అభిమానులు ఏర్పాటు చేయు కేక్ కటింగ్ కార్యక్రమం, పుట్టినరోజు వేడుకలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## కల్తీ మనిషి జగన్

- జగన్ పాలనలోనే నకిలీ మద్యానికి భీజం
- ఐదేళ్ళు జె.బ్రాండ్ అమ్మి ప్రజల ప్రాణాలు తీసిన జగన్
- నేడు మాట్లాడటం సిగ్గుచేటు: గూడూరి ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్ : కమీషన్ల కక్కుర్తితో గత 5 ఏళ్లు జే బ్రాండ్ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీసి ఆ డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేసిన జగన్ అండ్ కో నేడు మద్యం గురించి మాట్లాడడం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు. సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కల్తీ మద్యం సొమ్ముతో ఎన్నికల్లో పోటీ చేసిన వాళ్లు కూడా మద్యం గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొం టున్న ఎన్నికల సమయంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన దాసరి పల్లి జయచంద్ర రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టారు. జయచంద్రా రెడ్డిపై పోలీసు కేసు నమోదు చేయడం కూడా జరిగింది. ఇది ప్రభుత్వ, పార్టీ నిబద్ధతకు నిదర్శనం. ఎవరో ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి,

మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మండలానికి 13 మంది ఉపాధ్యాయులు ఎంపిక

నిజాంపట్నం, మేజర్‌న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా డిఎస్సీ చేపట్టి ఉద్యోగాలకు నూతనంగా ఎంపిక చేసిన ఉపాధ్యాయులు 13 మంది నిజాంపట్నం మండలానికి ఉపాధ్యాయులగా ఎంపికయ్యారని ఎంఇఓలు ఆర్. శోభాచంద్, శేషుగోపాలం తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ స్థానిక మండలానికి కేటాయించిన ఉపాధ్యాయుల్లో తొమ్మిది మంది స్కూల్ అసిస్టెంట్లుకాగా, మరో నలుగురు ఎస్‌జీటీలుగా ఉన్నారన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

## బౌద్ధక్షేత్రం వద్ద జరుగనున్న దమ్మ దీక్ష వేడుకలు వాయిదా



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బోధిసత్వ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 70 వ దమ్మ దీక్ష దిన వేడుకలు మంగళవారం నిర్వహించనున్న తెలిపామన్నారు.అనివార్య కారణాల దృష్ట్యా 14వ తేదీ జరగనున్న ఈ కార్యక్రమం ను వాయిదా వేస్తున్నట్లు ది ఆది ఆంధ్ర నవ బుద్ధిష్ట సొసైటీ కార్యదర్శి దోవా రమేష్ రాంజీ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద నిర్వహించాలని తలపెట్టిన విషయం అందరికీ తెలిసినదే అయితే వాతావరణ పరిస్థితులు దృష్ట్యా ఈ ప్రాంతంలో మరో రెండు మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వారు తెలుపుతున్న దృష్ట్యా పరిస్థితులు అనుకూలించవని గ్రహించిన పిమ్మట కార్యక్రమాన్ని తాత్కాలికముగా వాయిదా వేయుచున్నామన్నారు.తదుపరి జరిగే తేదీ ని కొద్ది రోజుల అనంతరం ప్రకటిస్తామని రమేష్ రాంజీ తెలిపారు.



## 41 రోజులు మాల ధరించిన స్వాములకు సద్ది

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గత కొన్ని సంవత్సరాల నుండి మాల ధరించిన స్వాములందరికీ 41 రోజులు సద్ది ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉంది అని గుళ్లపల్లి స్వాములు అన్నారు. మండలంలోని గుళ్లపల్లి గ్రామంలో నూకాలమ్మ కళ్యాణ మండపంలో 50 మంది స్వాములు కూటమి గా ఏర్పడి అయ్యప్ప స్వామి పీఠం ఏర్పరచుకొని నిత్యం అయ్యప్ప స్వామి పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీ ధర్మశాస్త్ర పీఠం వారి ఆధ్వర్యంలో అనగాని యువసేన, నాగు యూత్, ఎస్ఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో నిత్యం సుమారు 200 మంది మాల ధరించిన స్వాములకు సద్ది ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాటూరి నాగేశ్వర రావు, కాటూరి అంజి, గురుస్వాములు గుర్రం సునీల్, మోర్ల అప్పారావు, విశ్వనాథ్, కలగంటి కుమార్, రాఘవేంద్ర, కాటూరి ఏడుకొండలు, మణికంఠ, కన్నయ్య, వెంకటేష్, బన్నీ స్వాములు పాల్గొంటున్నారు.



## అద్దంకిలో వైసిపి నిరసన ర్యాలీ

అద్దంకి మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని బంగ్లా రోడ్డు వద్ద భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నుంచి ర్యాలీ బయలుదేరి రామ్ నగర్ వద్ద గల ఎక్సైజ్ కార్యాలయంకు చేరుకున్నారు. ర్యాలీలో తోపుడు బండిపై కాళీ మద్యం సీసాలు ఉంచి ర్యాలీ నిర్వహించారు. నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చి, దానిని రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలు హరిస్తున్న టీడీపీ నాయకుల వైఖరికి, కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎక్సైజ్ సీఐ హర్షవర్ధన్ రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అద్దంకి పట్టణంతోపాటు ఆయా మండలాల కన్వీనర్లు, వివిధ హోదాలలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎంఈఓ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల్లోని స్థానిక ఎంఈఓ ఆఫీస్‌లో, పాఠశాలలో విధులలో నూతనముగా చేరబోతున్న ఉపాధ్యాయులకు ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అంటే కేవలం పాఠంశాల భోజన కాదు. అది వ్యక్తిత్వ వికాసానికి పునాదిగా ఉండాలి. టీచర్లు సమాజ నిర్మాణ ంలో అత్యంత ప్రధాన పాత్ర పోషిస్తారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి వారిని దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల కర్తవ్య మని. తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పాఠశాల మౌలిక వసతులను బోధన ప్రమాణాలను మెరుగుపరచడ ంపై ప్రత్యేక దృష్టి సాధించింది. మీలాంటి నూతన ఉపాధ్యాయులు ఆ దిశగా కృషి చేస్తే విద్యా ప్రగతి లో ఆదర్శంగా నిలుస్తుంది. అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం వృత్తి కాదని నవ సమాజాన్ని తయా రు చేసే బాధ్యత మీ మీద ఉందని ఆయన గుర్తు చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్ట బోవు ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని తెలియజేశారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో చేరిన 12 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొద్దు నాగేశ్వరరావు, బి.రామకృష్ణ నాయక్, మందగిరి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి రాజ్యాంగంపై దాడే



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మనువాదులు, మతోన్మాదుల ప్రమాదం నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ మండలంలోని బి.మాచవరంలోని అంబేద్కర్ భవన్లో సోమవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ శూద్ర వర్ణంలో పుట్టిన వారు విద్య, ఉపాధి పరిపాలనలకు దూరంగా ఉండాలని, అంటరానివారుగా, ఊరికి దూరంగా జీవించాలని మనుధర్మశాస్త్రం చెబుతుందని అన్నారు. జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అడ్డగబొట్టు నరసయ్య, సుదర్శి నరసింహం, దాసరి సింగారావు, ప్రేమల సింగయ్య, దారా సుబ్బారావు, కోతి అంజయ్య, అన్నవరపు కోటేసు, కే.అంకమ్మరావు, పి.వెంగయ్య, ఏ.అంజిబాబు, నూతలపాటి శ్రీను, పులగర కోటేసు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల నవంబర్ 3 నుండి సమ్మె బాట పట్టనున్నట్లు ఎఐటియుసి నాయకులు ఖాసింవలి అన్నారు. సోమవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో ఎఐటియుసి నాయకులు ఖాసింవలి మాట్లాడుతూ ఎపి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఎ.ఐ.టి. యు.సి రాష్ట్ర సమితి పిలుపు మేరకు వివిధ దశలలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించను న్నుట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా ఇంజనీ రింగ్ సిబ్బందికి వర్క్ ఫర్ నేచర్ బట్టి ప్రస్తుతం పనిచేస్తున్న వేతనాలు పెంచి చెల్లింపులు చేపట్టాలన్నారు. మునిసిపల్ కార్మికులు విధుల్లో మరణించిన, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అప్కాస్ నందు నమోదు చేసి జీతాలు చెల్లించాలన్నారు. కరోనా సమయంలో తీసుకున్న అదనపు కార్మికులను అప్కాస్ నందు నమోదు చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ నాయకులు అధ్యక్ష కార్యదర్శులు ఆలూరి కోటయ్య, ఖాదర్ వలి, నాసర్, కిరణ్, రవి, మస్తాన్ వలి, ఇమాం హుస్సేన్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న కూటమి



నగరం, మేజర్ న్యూస్: నకిలీ మద్యంతో ఎందరో అమాయకులు చనిపోతున్నారని, బెల్టు షాపుల్లో నకిలీ మద్యం ఉన్నప్పటికీ అదుపు చేయక పోగా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ మద్యం వల్ల రాష్ట్రానికి ప్రతి నెలా 70-80 కోట్ల రూపాయిల ఆదాయం వస్తున్నప్పుడు నకిలీ మద్యంపై ఎందుకు నిఘా ఉంచరని, రాష్ట్ర వ్యాప్తంగా కుటీర పరిశ్రమలాగా మద్యం విక్రయాలు తయారయ్యాయని మండిపడ్డారు. నామమాత్రంగా మంత్రంగా కేసులు పెడితే సరిపోదని, నకిలీ మద్యం ఎక్కడి నుంచి వస్తుందో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైకాపా స్థానిక మండల కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిజాంపట్నం కోటేశ్వరరావు, నియోజక వర్గ యువజన అధ్యక్షుడు దొంతి బోయిన కొండలురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్‌మోహన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన శ్రీ రంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం దేవస్థానం నందు ట్రస్ట్ బోర్డు చైర్మన్, ట్రస్ట్ సభ్యుల ప్రమాణ స్వీకర మహోత్సవానికి విచ్చేసి తిరుగు ప్రయాణంలో కర్నూల్ వెళుతూ దోర్నాలలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిని శ్రీ రంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కాశీరావు, లావణ్య దంపతులు సోమవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు.



## విధుల్లో చేరిన ఉపాధ్యాయులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్ద దోర్నాల నందు డీఎస్సీ 2025 ద్వారా నూతనంగా రిక్రూట్ అయిన ఉపాధ్యాయులు ముగ్గురు విధులలో చేరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యాంప్రసన్న తాంజ ఈ నెల 13వ తేదీన ఉదయం వారిని విధులలో జాయిన్ చేసుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ గణితం ఉపాధ్యాయులుగా పల్నాటి వెంకటసుబ్బారెడ్డి,స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా గాలి శ్రీకాంత్, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా పులి రమాదేవి విధులలో జాయిన్ అయ్యారు. పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు.



## సంతకాల సేకరణలో పగడాల రంగస్వామి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని పలు గ్రామాలలో, సంతకాల సేకరణకు గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి, నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జమాల్, నాగేశ్వరావు, బుజ్జి, పెనగనూరు వెంకటేశ్వర్లు, చాంద్, డిఎన్ఆర్ తదితర కాంగ్రెస్ నాయకులు ఇంటింటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని రాహుల్ గాంధీ కి మద్దతుగా గ్రామాలలో సంతకాల సేకరణ చేపట్టారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 14 అక్టోబర్ 2025



# నూతన స్మార్ట్ రైస్ రేషన్‌కార్డులు పంపిణీ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: సంతనూతలపాడులోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో కార్డుదారులకు క్యూఆర్‌కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రైస్‌రేషన్ కార్డులను తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, ఎంపీడీవో డి.సురేష్‌బాబు, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు, వీఆర్వో పి.వెంకటస్వామి తదితరులు పంపిణీ చేశారు. ఈ కొత్త స్మార్ట్ రైస్ రేషన్‌కార్డులు ఏటీఎం కార్డులా ఉంటుందని, ముఖ్యంగా కొత్తగా రేషన్ కార్డులు కొరకు లబ్ధిదారులు దరఖాస్తులు పెట్టుకుంటే వారికి కూడా ఈ కొత్త రైస్ కార్డులు లభిస్తాయని తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు అందించిన ఈ కొత్త స్మార్ట్ రైస్ రేషన్ కార్డులను సద్వినియోగపర్చుకోవాలని తహసిల్దార్ నారాయణరెడ్డి కోరారు. సంతనూతలపాడులో షాప్ నంబర్ 15కు సంబంధించి 445 కొత్త స్మార్ట్ రైస్ రేషన్ కార్డులను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు మాజీ సర్పంచ్, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు అధ్యక్షత వహించగా సంతనూతలపాడు ఒకటవ సచివాలయం విఆర్ఓ పి.వెంకటస్వామి దీనిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్, చెన్న కేశవస్వామి ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు షేక్ నాయబ్, మట్టా పోలిశెట్టి, పావులూరి నారాయణస్వామిచౌదరి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దాసరి ప్రకాశం, అంబేద్కర్ సంఘం నాయకులు ఎద్లూరి నాగేశ్వరరావు, పి.లక్ష్మీనారాయణ, బి.అనీల్, సుదర్శ చక్రి, దర్శి ప్రేమ్ చందు, దాసరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## దేవకిని సన్మానించిన జనసేన నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన జ్యోతిర్లింగ శైవక్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన కనిగిరి నియోజకవర్గ జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లును జనసేన జిల్లాకార్యదర్శి రహీముల్లా అధ్వర్యంలో మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజశేఖర్ ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం శ్రీశైలంలో జరిగిన కార్యక్రమంలో దేవకివెంకటేశ్వర్లును పలువురు జనసేన నాయకులతో కలిసిన జానపాటి రాజా దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు 'మీకోసం'కు 71 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 71 ఫిర్యాదులు అందాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారులకు ప్రత్యక్షంగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల సవివరాలను తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, తక్షణ పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని బాధితులకు అధికారులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, దర్శి సిఐ రామారావు, కంభం సిఐ మల్లికార్జున రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న పొదుపులు - పెద్ద భవిష్యత్తు

### కిట్స్‌లో సెబి ఆర్థిక నిపుణులు డా.ఎస్.శ్రీనివాసరావు ప్రత్యేక అవగాహన



మార్కాపురం, మేజర్‌న్యూస్: దేవరాజుగట్టులోని కృష్ణచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో బీటెక్ విద్యార్థుల కోసం ఆర్థిక అవగాహనపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత భద్రతల, మారక మండలి ఆర్థిక నిపుణులు డా.ఎస్.శ్రీనివాసరావు ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులతో ఆర్థిక సాక్షరత ప్రాధాన్యంపై విస్తృతంగా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ 'ప్రస్తుత కాలంలో జీవితం పూర్తిగా డబ్బుపై ఆధారపడి ఉంది. ఇలాంటి కాలంలో యువత పొదుపు అలవాటు, స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్ దృక్పథం, అవలంబించడం అత్యంత అవసరం. చిన్న మొత్తాల్లో క్రమం తప్పకుండా చేసే పెట్టుబడులు భవిష్యత్తులో పెద్దప్రయోజనాలను అందిస్తాయని అన్నారు.డాక్టర్ శ్రీనివాసరావు విద్యార్థులకు వివిధ పొదుపు,పెట్టుబడి అవకాశాలు, మ్యూచువల్ ఫండ్స్, షేర్‌మార్కెట్ పరిచయం, బాండ్లు, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు వంటి అంశాలపై వివరించారు. ఆర్థికనిర్ణయాలు తీసుకునే ముందు అవగాహన కలిగి ఉండడం ఎంత ముఖ్యమో ఆయన స్పష్టంచేశారు. 'ప్రతి విద్యార్థి తన ఆదాయంలో కొంత భాగాన్ని తప్పని సరిగా పొదుపు చేయాలి. అది క్రమబద్ధంగా చేస్తే భవిష్యత్తులో ఆర్థికస్వాతంత్ర్యం సులభంగా సాధ్యమవుతుందని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కిట్స్ కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాప కులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సదస్సును కళాశాల శిక్షణ, అవగాహనవిభాగం సమన్వయం చేసింది.

## స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాట్లమడ అగ్రహారం రేషన్ షాపు 2లో కొత్త రేషన్ కార్డ్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. తెలుగుదేశంపార్టీ జనసేన పార్టీ నాయకుడు పెద్దారవీడు మాజీ జెడ్పిటిసి జండా రవి, మద్దలకట్ట మాజీ గ్రామపూటి అధ్యక్షుడు బూస సూర్యనారాయణ, పెద్దారవీడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు అలిశెట్టి రామాంజనేయులు స్కూల్ చైర్మన్ జెడ్డా రవి, కూటమి నాయకుడు కలిసి పంపిణీ చేయడం జరిగింది.

## సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్‌కుమార్



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి సర్కిల్‌ఇన్స్పెక్టర్‌గా రాజేష్‌కుమార్ ఆదివారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇప్పటివరకు సిఐగా పనిచేసిన టి.వెంకటేశ్వర్లు విఆర్‌కు బదిలీ అయ్యారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ కుమార్ ను ఎస్సై వివేమన, సర్కిల్ కార్యాలయం సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ కుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం గట్టి కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు.

# ప్రజా పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలి

### తహసీల్దారును విన్నవించిన ఏఎంసి చైర్మన్



పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బీసీ కాలనీ, ఇస్లాంపేట, ప్రకాష్ నగర్‌లలో ప్రజా పంపిణీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ పేర్కొన్నారు. ఆమేరకు సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డిని కలిసి విన్నవించారు. ఆయా ప్రాంతాల్లో రేషన్ షాప్ లో అందుబాటు లేదని చెప్పారు. రేషన్ షాపులు దూరంగా ఉండటంతో కూలి పనులు చేసుకుని వచ్చేసరికి సమయం దాటిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పేద ప్రజలకు అందుబాటులో రెండు రేషన్ దుకాణాలను దగ్గరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అందుకు స్పందించిన తహసిల్దార్ ఆయా ఆయా ప్రాంతాల్లో ప్రజలకు నిత్యవసర వస్తువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిటి సాజిదా ఆర్ ఐ టిడిపి నాయకులు షేక్ మౌలాలి షేక్ కాలేశా తదితరులు పాల్గొన్నారు.


## చేపల చెరువు బహిరంగ వేలం ప్రకటన

గ్రామ పంచాయితీ కార్యాలయము - ధర్మవరం

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, ధర్మవరం గ్రామ పంచాయితీ పరిధిలోగల చిన్నచెరువు నందు 2025-26,2026-27 మరియు 2027-28 మూడు సంవత్సరాల కాలమునకు అనగా 1435, 1436 మరియు 1437వ ఫసలీలకు చేపలు వేసి పట్టుకొను హక్కులకు గాను శ్రీయుత డివిజనల్ పంచాయితీ అధికారి చీరాల వారి ఉత్తర్వులు ఆర్.ఓ.సి.నెం: 02/DLPO/2025, తేది. 13/10/2025న ప్రకారం తేది: 22.10.2025 మధ్యాహ్నం 3.00 గం॥లకు ధర్మవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

**షరతులు:**

1) పాటలో పాల్గొనే వారు ధరావత్తు లేదా డిపాజిట్ కింద రూ.1,50,000/- లు చెల్లించాలి లేదా ఏదేని బ్యాంక్ నుండి పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ ధర్మవరం వారి పేరు మీద డిడిని తీసి జత పరచవలెను.

2) ప్రభుత్వ మద్దతు ధర రూ.7,00,000/-లు చెరువు కాలపరిమితి 2025-26, 2026-27 మరియు 2027-28 వరకు అనగా మూడు సంవత్సరాలు (1435,1436 మరియు 1437 ఫసలీలకు మాత్రమే)

3) బహిరంగ వేలంలో పాల్గొనువారు డిపాజిట్లను ఉదయం 10.00 గం॥ల నుండి 1.00 గం॥ల వరకు మాత్రమే తీసుకొనబడును. మధ్యాహ్నం 3:00గం॥ల నుండి బహిరంగ వేలం జరుపబడును.

4)ఈ వేలంలో పాల్గొనువారు రూ. 5,00,000/- సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించవలెను.

5) పాటను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీకి పూర్తి అధికారంల కలదు. షరతులు వర్తిస్తాయి.

చావల కళ్యాణి, సర్పంచ్, ధర్మవరం, సెల్: 63041 17153.

పల్లా నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి, ధర్మవరం. సెల్: 81848 62914.

సూర్య
www.suryaa.com



# పనితీరులో నాణ్యతను పాటించాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

పనితీరు మార్చుకోండి, ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, పీజీఆర్ఎస్ సిబ్బంది పని తీరుపై సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్షించారు.కలెక్టరేట్ లో సిబ్బంది చురుకుగా పని చేయాలి, పనితీరులో నాణ్యత ఉండాలని కలెక్టర్ చెప్పారు. పి జి ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించాలి, పరిష్కరించిన తదుపరి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి ఇవ్వాలన్నారు. పిజిఆర్ఎస్కు వచ్చే ప్రజల సౌకర్యార్థం అర్జీలు రాయడానికి సిబ్బందిని నియమిస్తామన్నారు. ప్రజల ఇబ్బందులు పడకుండా ఈ ప్రక్రియ కొనసాగు తుందన్నారు. ఈ ప్రక్రియను సమ



ర్థంగా నిర్వహించేలా కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, పీజీఆర్ఎస్ బృందం పర్యవేక్షణ పెరగాలన్నారు. వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులకు సూచనలు చేస్తూ, అర్జీల పరిష్కారంపై సహకారం అందించాలన్నారు. ప్రతిరోజు ఉదయం 11 నుంచి 12 గంటల వరకు జిల్లా కలెక్టర్ ను ప్రజలు ఎవరైనా సంప్రదించడానికి వీలుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అర్జీ నమోదు కాగానే కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది సంబంధిత శాఖల వారితో మాట్లాడాలన్నారు. చుక్కల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించ డానికి తక్షణమే చర్యలు తీసుకోవా లన్నారు. అలా ంటి బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పించు కోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. రెవె న్యూకు సంబంధించిన ప్రతి అర్జీకి వీఆర్వో నివేదిక ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, డ్వామా పిడి విజయలక్ష్మి, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే వేగేశన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలోని శ్రీ బగళాముఖి అమ్మ వారి ఆలయ ంలో బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన పాల కవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పూజలు నిర్వహించి అనంతరం నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీ కారం చేయించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అమ్మ వారి ఆలయ నూతన పాలకవర్గ సభ్యుల వివరాలు కలకోట చక్రధర్ రెడ్డి, కె.నా గవేణి, ఎ.వి.పద్మజ, యస్.సముద్రాలు, వెంకటప్పయ్య, ఎ.ఉషారాణి, కె.పట్టాభిరామారావు, కె.అశోక్, కె.శివలీలా, వి.ప్రసాద్, సిహెచ్.రాంబాబు, డి.బాలాజీ రెడ్డి ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు అష్ఫల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కనుమూరి సాంబ మూర్తిరాజు, వెంకటపతిరాజు, శివాలయం కమిటీ చైర్మన్ పరిమి రామకృష్ణ సాయిబాబు, చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఇందూరి సాయి గుప్తా, తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన దేవకి

కనిగిరి, మేజర్‌న్యూస్: శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం చంద్రావతి కళ్యాణమండపం నందు జరిగింది. శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యులుగా కనిగిరి పట్టణానికి చెందిన వాసవి సత్ర సముదాయం అధ్యక్షులు, జనసేన నాయ కులు దేవకి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని దేవకి వెంకటేశ్వర్లును శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.



## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు చందలూరు విద్యార్థుల ఎంపిక

దర్శి, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా స్థాయి అండర్ 19 త్రోబాల్ బాల బాలికల ఎంపిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలచందలూరు నందు జరిగాయి. ఈ పోటీలలో చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9 ,10వ తరగతికి చెందిన నలుగురు విద్యార్థులు కె.విన్ను బాబు, ఎం.యశ్వంత్ ,ఆర్. ప్రేమ్, ఎస్. సతీష్ కుమార్ ఎంపికయ్యారు. త్వరలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటార .వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం గురుప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనే యులు , ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్ పి బాల నరసింహులు అభినందించారు.

## ప్రజల సమస్యలను ఓపికతో వినాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రజలకు నాణ్యమైన సేవలం దించి సంతృప్తి పరచాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారు లదగ్గరకు సమస్యలను చెప్పుకోవడానికి వస్తారని అధికారులు సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, సర్వే శాఖలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని సమస్యలు పరిశీలించడానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. మండల స్థాయిలోప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన



చెప్పారు. సంతమాగులూరు మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటిని పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, కె.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ ఎస్.లవన్న, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరి ష్కారం చూపాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో



విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 66 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి ఏ.శ్రీనివాసరావు, బిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎమ్.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## 12వ వార్డులో డ్రైన్ పనులకు భూమి పూజ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గం శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాను సారం మేరకు చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డ్ డ్రైన్ పనులకు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు భూమి పూజ చేశారు. 15వ ఫైనాన్స్ క్రింద రూ.20 లక్షలు మంజూరు చేసి ఈ పనులు ప్రారంభించడం జరిగి ంది అన్నారు. కార్యక్రమంలో 12వ వార్డ్ మామిడాల సుబ్బారావు, మున్సిపల్ డిఇఇ రఘురామ్, ఎఇ కట్టా రవి కుమార్, మున్సిపల్ కాంట్రాక్టర్స్, సచివాలయం ఏమిని టీస్ సెక్రెటరీస్, వార్డ్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## 23వ వార్డులో ...

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల శాసనసభ్యులు మాలకొండయ్య ఆదేశానుసారం సోమవారం చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డ్ వినాయక గుడి వద్ద వినాయక స్వామిని దర్శించుకొని సీసీ రోడ్డు, డ్రైనుకు 15వ ఫైనాన్స్ గ్రాంటు నుంచి రూ.37.50లక్షలతో చేపడు తున్న పనులకు భూమి పూజ చేసి మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి 23వ వార్డ్ కౌన్సిలర్ అప్పల అరుణ, శ్రీనివాస్ రెడ్డి,24వ వార్డ్ కౌన్సిలర్ ఈసర్ల సుజాత, మున్సిపల్ డిఇఇ రఘురామ్, ఎఇ కట్టా రవి కుమార్, కాంట్రాక్టర్, ఈసర్ల అశోక్, సచివాలయం ఏమినిటీస్ సెక్రెటరీస్, వార్డ్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,43,998లు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 2,43,998 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహ బాబు తెలిపారు. వీటిలో పూజా టికెట్లు విక్రయం ద్వారా 86,520 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 29,660 శాశ్వత అన్నదాన పథకానికి 76,722 స్వామివారి పంచా మృత అభిషేకం పూజలకు 33,096 స్వామివారి శ్రీపాద కానుకలు జమ 18,000 కలిపి మొత్తం 2,43,998



వచ్చినట్లు ఇఓ తెలిపారు. శాశ్వత అన్నదాన పథకానికి కడప జిల్లా పోరుమామిళ్ల మండలం చిన్నాయపల్లె గ్రామస్థులు కొండా చినసాయమ్మ, వెంకటసుబ్బమ్మ దం పతులు కుమారుడు సూర్యనారాయణ 50,000 రూపా యలు ఇచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దాతల ను స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అం దజేసి దేవస్థానం తరుపున అభినందించారు. అదేవిధంగా దేవస్థానం నందు ఇఓ గిరిరాజు నరసింహబాబు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
14 అక్టోబర్ 2025


# నిర్లక్ష్యపు నీడలో జిల్లా విద్యాశాఖ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సాక్షాత్తు భారత ప్రధాన మంత్రి గుర్తించిన విశ్రాంత ప్రధానో పాధ్యాయులను నేటి వరకు కూడా గుర్తించక పోవడం జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తున్నది. 150 కోట్ల భారత జనాభాలో గౌరవ భారత ప్రధాన మంత్రి విశిష్ట వ్యక్తులుగా 100 మందిని గుర్తించడం మనకు తెలిసిందే. విశిష్ట వ్యక్తులుగా గుర్తించిన 100 మందితో వారి ఫోటో లతో వారు చేస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వమే ఒక ఆల్బమ్ రూపొందించి ఏ రాష్ట్రానికి చెందిన వారికి ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి పంపడం జరిగింది. జాతీయస్థాయిలో గుర్తింపబడిన వ్యక్తుల ను ఏ రాష్ట్రానికి చెందిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులు వారి కార్యాలయంకు పిలిపించి గౌరవించి, ఆల్బమ్ వారి చేతుల మీదుగా అందజేశారు. అంతటి విలువ గల వ్యక్తులను ఎటువంటి పైరవీలు, ప్రచారా ర్భాటాలకు దూరంగా ఉండే వ్యక్తులను ఏమాత్రం జిల్లా విద్యాశాఖ గుర్తించిన పాపాన పోలేదు. కారణం ఏమిటంటే గెజిటెడ్ స్థాయిలో రిటైర్ అయిన వ్యక్తులు కావడం, ఎటువంటి పైరవీలు ప్రచార అర్భటాలు చేసుకోకపోవడం వారు చేసిన తప్పుగా భావించారు. స్వాతంత్ర్యదినోత్సవాలకు, రిపబ్లిక్ డే దినోత్సవాలకు గౌరవ గవర్నర్ ఆధ్వర్యంలో రాజ్ భవన్‌లో జరిగే తేనేటి విందులకు ఇప్పటికి కూడా విశిష్ట వ్యక్తులుగా గుర్తించిన వారిని గుర్తుపెట్టుకుని ఆహ్వానిస్తున్నారంటే వారి గొప్పతనం ఏంటో చెప్పకనే తెలియజేస్తున్నది. కాని ఇప్పటివరకు కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే తేనీటి విందులకుఒక్కసారి కూడా అటువంటి వారిని గుర్తించిన దాఖలాలు లేవు. జిల్లా కలెక్టర్ ఏ శాఖకు సంబంధించిన అధికారులకు ప్రముఖ వ్యక్తులను గుర్తించి ఆహ్వానించవలసిందిగా ఆ శాఖ అధికారులకు విషయం తెలియజేస్తారు. ఇటీవల కేంద్ర హోంశాఖ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధానమంత్రి గుర్తించి, ప్రశంసించిన వ్యక్తులను రాజ్ భవన్‌లకు పిలవండి అని ఆ



ప్రకటన సారాంశం. జాతీయ స్థాయిలో గుర్తింపబడిన వ్యక్తులను కొన్ని రాష్ట్రాలలో (బిజెపి అధికారంలో లేని రాష్ట్రాలు) ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోటోకాల్ పోస్టులలో వారిని నియమించి గౌరవిస్తున్నట్లు సమాచారం. ఒక రాష్ట్ర మంత్రితో కలిసిన ఫోటోలు, ఫ్లెక్సీ లతో హల్చల్ చేసే ఈ రోజుల్లో సాక్షాత్తు దేశ అత్యున్నత స్థాయిలో ఉన్నటువంటి ప్రధానమంత్రి జాతీయస్థాయిలో గుర్తించిన వ్యక్తులను విద్యాశాఖ గుర్తించకపోవడం అనేది ఆ శాఖకే చెల్లింది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి కేంద్రీకరించి అటువంటి వ్యక్తులను ఒక వేదిక ఏర్పాటు చేసి జిల్లా అధికారులందరికీ పరిచయం చేయటం వారి నైతిక బాధ్యతగా ప్రజలు భావిస్తున్నారు. అంతటి గొప్ప వ్యక్తులను చూసే భాగ్యం కూడా ప్రజలకు కలుగుతుంది అనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకో వాల్సిందిగా ప్రజలు కోరుతున్నట్లు సమాచారం.



## బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో వర్క్ షాప్ ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ హార్డ్వేర్ డిజైన్ పైవర్క్ షాప్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూమిత్ర టెక్నాలజీస్ సంస్థకు చెందిన ఎస్.కేదార్ నాథ్ విచ్చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సైద్ధాంతిక, ఆచరణాత్మక పరిజ్ఞానం మధ్య ఉన్న అంతర్యాన్ని తగ్గించడం ఈ వర్క్ షాప్ ప్రధాన లక్ష్యం తెలిపారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఇన్నోవేషన్ ఆటోమేషన్ పరికరాలు పునరుత్పాదక ఇంధనా రకాల ఎలక్ట్రానిక్స్ హార్డ్వేర్ డిజైన్ ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడుతుందని, ఈ వర్క్ షాప్ ద్వారా పాల్గొనేవారు సర్క్యూట్ డిజైన్ పిసిబి లేఅవుట్ హార్డ్వేర్ టెస్టింగ్ వంటి ముఖ్యమైన నైపుణ్యాలను నేర్చుకుంటారని తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో అధ్యక్షులు ముక్కమల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి మానవ నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు పోతెపల్లి చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల మరణం కలిచి వేసింది

**- మద్దులూరు అమర్నాథ్**

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల వాడరేవులో సముద్ర స్నానానికి వచ్చిన విద్యార్థులు ప్రమాద వశాత్తూ వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో స్నానానికి దిగిన విద్యార్థులు అలల వృద్ధితికి ప్రమాద వశాత్తూ 9 మంది అపాయ పరిస్థితులు ఎదుర్కొనగ మత్స్యకారులు 4 గురిని కాపాడటం జరిగినంది. ఈ ఘటనలో 5 గురు విద్యార్థులు మరణించిన విషయం టీడీపీ యువ నాయకులు మద్దులూరి అమర్నాథ్ తెలుసుకొని ఏరియా హాస్పిటల్ లోని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వాడరేవులో మరింత భద్రత చర్యలు ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాయంత్రం ఆర్డీవో పోలీస్ అధికారులతో ఘటన సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు జిలాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం చీరాల తహసిల్దార్ కార్యాలయం ఎదుట దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిలాని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తీవ్ర ద్రోహం చేసిందని ముఖ్యంగా కార్పొరేషన్ నిధులను పక్కదారి మళ్లించి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింద న్నారు. అనేకమంది నిరుద్యోగులు, చిన్నచిన్న ఉపాధి నెల కొల్పుకునే వారు కార్పొరేషన్ రుణాలు అందక ఇబ్బందు లకు గురయ్యారన్నారు. ప్రజా మద్దతుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇబ్రహీం, కరిముల్ల, షరీఫ్, రమేష్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం మాఫియా నడుపుతున్నది టిడిపి నేతలే!






వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: టిడిపి నేతల కనుసన్నల్లోనే కల్తీ మద్యం మాఫియా జరుగుతుందని కల్తీ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వరి కూటి అశోకబాబు డిమాండ్ చేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రం వేమూరులో కల్తీ మద్యాన్ని అరికట్టాలంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరకూటి అశోక్ బాబు నేతృత్వంలో వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. వేమూరు రైల్వే గేట్ నుండి స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం అందజేశారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ నీ ఉద్దేశించి అశోక్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమినేతల నేతృత్వంలోనే కల్తీ మద్యం విచ్చల విడిగా సరఫరా అవుతుంది అన్నారు, కల్తీ మద్యనే తాగి అనేకమంది పేదవారు అనా రోగ్యం పాలవటమే కాకుండా మృతి చెందుతు న్నారని మృతుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కల్తీ మద్యం కేసులో దోషులను శిక్షించాలని,కల్తీ మద్యం కేసును సిబిఐకి అప్పగించాలని డిమా ండ్ చేశారు.ఈ సందర్భంగా తోపుడు బండి పైమద్యం సీసాలు పెట్టి అమ్ముతూ నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక తన పార్టీ నాయకులకు మద్యం షాపులు అప్పగించి, వారి లాభాల కోసం కల్తీ మద్యాన్ని విక్రయించే విధంగా ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులకు కోగంటి లవకుమార్,పెరికల పద్మారావు,గాదె శివరామ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లి మంత ఏడుకొండలు,గోపాలం రాము, దున్న మీరేస్ బాబు,మాజీ పిఎస్ఈఎస్ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్ ,కూచిపూడి మోషే,శివ పార్వతి,తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ మద్యాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి నిరసన ర్యాలీ

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నకిలీ మద్యం కుటీర పరిశ్రమలగా తయారైందని బాపట్ల జిల్లా వైయస్సార్సీపి ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి అన్నారు. సోమవారం నకిలీ మద్యానికి వ్యతిరేకంగా పట్టణంలోని రథం బజార్ వైయస్సార్సీపి కార్యాలయం నుండి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనగా వెళ్లి ప్రొవిషన్ ఎక్స్చేంజ్ శాఖ అధికారికి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా కోకిరాగో రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వమే నకిలీ మద్యాన్ని ప్రోత్సహించడం దారుణమని దీనివలన పేదల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం ఆస్పత్రులని, కాలేజీలని నిర్మించాలని చూస్తే, ఈ ప్రభుత్వం మాత్రం కల్తీ మద్యంతో వాళ్ళ ఆరోగ్యంతో చెలగాటమాడుతుందని ఎద్దేవా చేశారు. ఈ ర్యాలీలో జోగి రాజా, కొక్కిలిగడ్డ చెంచయ్య, ఎంపీపీ హరిబాబు, మార్పులోలు కొండలు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, పీత వేణు, గౌని కృష్ణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మా ఊరికి బస్సు కావాలంటూ డిఎంకు వినతి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఊరికి ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని బాపట్ల మండల పరిధిలోని పెద పులుగు వారిపాలెం గ్రామంలోని మహిళలు సోమవారం బాపట్ల ఆర్టీసీ డిఎం కలిశారు. బాపట్ల చుట్టుపక్కల ప్రాంతాలకు తమ గ్రామం నుంచి బస్సు నడపాలని ఈ సందర్భంగా వారు కోరారు. గతంలో ఊరికి బాపట్ల నుండి బస్సు ఉండేదని అయితే కాలక్రమేణా బస్సు ఆపివేయడం జరిగిందని దాన్ని పునరుద్ధరణ చేయాలని డిఎంను మహిళలు కోరారు.

## సమజాభివృద్ధి మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: క్రమ శిక్షణకు మారుపేరుగా నిలిచి పాఠశాల అభివృద్ధి అదేవిధంగా విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు యస్.యం.షరీఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా ఇటీవల డియస్సీలో ఎంపికై నూతనంగా నియమితులై పాఠశాలలో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులకు అభినందన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు పలువురు ప్రముఖులు అన్నారు. సోమవారం మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడుగా గత జూన్ నెలలో పదోన్నతి పొందిన యస్.యం.షరీఫ్ అభినంద నసభ అదేవిధంగా నూతనంగా పాఠశాలలో విధుల్లో చేరిన ఉపాధ్యాయులు రహమాత్ బాషా, బడేమియా, శ్రీనివాసులు, కరుణాకర్ లకు అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యతో సాధ్యమని అందుకు విద్యార్థులను చినతనం నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను భోదించి అన్నిరంగాల్లో రాణించేలా కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు సమాజంలో అత్యంత గౌరవం గుర్తింపు ఉంటున్నట్లు అందుకు నిదర్శనంగా నిలుస్తున్న ప్రధానోపాధ్యాయుడు షరీఫ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అదేవిధంగా నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు మంచిపేరు తెచ్చుకుని పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యస్.యం.షరీఫ్, సర్పంచ్ కొండూరు కొండయ్య, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు జి.రామకృష్ణంరాజు, జయరామ రాజు, ముని రాజు, పియంసి ప్రతినిధి యం.నారాయణ, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మీడియా మిత్రునికి అండగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్



బాపట్ల, మేజర్‌న్యూస్: మీడియా మిత్రుడు రాబి సందీప్ రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలై కాలుకు తీవ్ర గాయాలు, కుడి భుజం జారడంతో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్, మీడియా మిత్రుల ఆధ్వర్యంలో సోమవారం రాబి సందీప్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.16,100లు నగదును అందజేశారు. కార్యక్రమంలో మీడియా మిత్రులు అందరూ పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## ఐక్య పోరాటాల ఫలితమే కాలా పరిమితం సర్క్యులర్ రద్దు : సిఐటియు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల వివోఏ యూనియన్ విస్తృత స్థాయి సమావేశం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు ఎం పార్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వివోఏల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ సంఘాల సమైక్య పొదుపుల ఆన్లైన్ వర్కు ఆపు చేయడంతో వివో ఎలా కాల పరిమితి సర్క్యులర్ రద్దయిందని అన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో 2019లో గ్రామ సంఘాల సమైక్య మార్పుతో పాటు వివోఏను మూడు సంవత్సరాల కు ఒకసారి మార్పు చేయాలంటూ ఇచ్చిన సర్కులర్ను వివోఏలు ఐక్యంగా పోరాడి రద్దు చేయించుకున్నందుకు సిఐటియుగా అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజులలో వివో ఏలు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేయాలని అన్నారు. వివో ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికిచ్చే గౌరవేతనం సమైక్యలో కాకుండా వివోఏ అకౌంట్లో జమ కావాలని, అర్హత ఉన్న వివోఏలను సీసీలుగా నియమించాలని, ప్రతి వివోఏ లకు గ్రూప్ ఇన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గిద్దలూరు మండలం వివోయేల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వివో ఏల సంఘం మండల అధ్యక్షురాలిగా ఎన్.నాగలక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఎం పార్వతి, ప్రధాన కార్యదర్శిగా జి.మాబున్ని, సహాయ కార్యదర్శిగా నాగమల్లేశ్వరి, కోశాధికారిగా పి.గంగాదేవి, కమిటీ సభ్యులుగా భాగ్యలక్ష్మి, లక్ష్మీదేవి, స్వాతి, భవానిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## నూతన ఉపాధ్యాయులకు ఏపీటీఎఫ్ శుభాకాంక్షలు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల మెగా డియస్సీ ద్వారా ఎంపికై శనివారం మండలంలోని అంబవరం, డిజిపేట, సిఎస్‌పురం, శీలంవారిపల్లె, నల్లమడుగుల, అరివేముల, ఎదగోగులపల్లె, సి.నాగులవరం, పెదరాజుపాలెం పాఠశాలల్లో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులకు మండల ఏపీటీఎఫ్(ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఏపీటీఎఫ్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ సమాజాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయాలంటే విద్యారంగంతో సాధ్యమని విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా బాధ్యతగా సేవలు అందించి సమాజంలో పాఠశాలల పరిధిలో గౌరవం గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపి నూతన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనంద్ బాబు,షేక్ నాయబ్ రసూల్, కె.రామసుబ్బారావు, కె.చెన్నయ్య, జి.రామకృష్ణ, చంద్రశేఖర్, సుబ్బారాయుడు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మనిషి జగన్

**మొదటి పేజీ తరువాయి** పార్టీకి అంటగట్టేలా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. వాస్తవాలను వక్రీకరించి మద్యం కుంభకోణంలో జగన్ తమ కొండత దోపిడీని కప్పిపెట్టు కొనే కుట్ర నాటకం ఆడుతున్నారు. కల్తీ మద్యంలోని వాస్తవాలను బయటకు తీసేందుకు నలుగురు ఐపీఎస్ లతో కూడిన సిట్ ఏర్పాటు చేయడం జరిగింది. కల్తీ మద్యం గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది. దీని ద్వారా రాష్ట్రంలో జరిగే కల్తీ మద్యానికి చెక్ పెట్టడం జరుగుతోంది. కానీ నాడు మద్యపాన నిషేధం చేస్తానని గద్దె నెక్కిన జగన్ రెడ్డి గత ఐదేళ్లు నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు. మీరు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టే కదా..? గత ఐదేళ్లు కల్తీ మద్యంతో దోచుకున్న డబ్బులతో ఆఫ్రికాలో సునిల్ రెడ్డి, చెవిరెడ్డి, ద్వారంపూడి వైసీపీ నేతలు వ్యాపారాలు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎవరు తప్పు చేసిన ఉపేక్షించేది లేదు. వైసీపీ వైసిపి అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితి లేదని గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.

# గాంధీజీ జీవిత సాఫల్య పురస్కారాలు అందుకున్న డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీప్రసన్నచెన్నకేశవస్వామి దేవస్థాన ప్రాంగణ మందు శ్రీవిఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం, ఎల్‌సిఈఎస్ నేషనల్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో కూచిపూడి కళావైభవం, జాతీయ ఆధ్యాత్మిక పురస్కారం గాంధీజీ జీవన సాఫల్య పురస్కారాలు చీమకుర్తికి చెందిన శ్రీఅభయ సేవ ఫౌండేషన్ అధినేత డాక్టర్ మద్దాళి మాధవరావుకు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేంద్ర, కే బుచ్చేశ్వరరావు దంపతులు కృష్ణశర్మ జానకిరామ్ సిద్దు బి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ మద్దాళి మాధవ మాట్లాడుతూ ఈ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలు సేవా సంస్థలు, కళా సంస్థలు సాహిత్య సంస్థలు, పట్టణ ప్రముఖులు పాల్గొని 'డాక్టర్. మద్దాళి'కి అభినందనలు తెలియజేసారు.

## మార్కెట్ యార్డు బలోపేతం దిశగా చర్యలు: మంత్రి స్వామి

**మొదటి పేజీ తరువాయి** ఏపుగా పెరిగిపోయిన జామాయిల్ చెట్ల బహిరంగ వేలం చేపట్టి దాని ద్వారా వచ్చిన నిధులను మార్కెట్ కమిటీ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. వేలం ద్వారా జమ అయ్యే డబ్బుతో మార్కెట్ యార్డ్ అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పించడం కొరకు ఖర్చు చెయ్యాలని ప్రభుత్వం ఆదేశాలను మంత్రి వివరించారు. ముందుగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన పాలక మండలి సమావేశంలో పాల్గొని మార్కెట్ యార్డ్ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. అనంతరం ఆయన మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మించల బ్రహ్మయ్య, నాయకులు కూనప రెడ్డి సుబ్బారావు, షేక్ సంధాని భాష, సన్నె బోయిన మాలకొండయ్య, సుదర్శ ప్రసాద్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ బైరపునేని మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌ను కట్టడి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** పర్యవేక్షణ చేపట్టడంతో పాటు ప్రభుత్వానికి రావాల్సిన రాబడి పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ మైనింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా అక్రమ మైనింగ్ జరగరాదని స్పష్టం చేసారు. జిల్లాలో ఏ కారణం చేత మైనింగ్ క్వారీ పనిచేయడం లేదన్న విషయాన్ని సమగ్ర నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, గనుల శాఖ డిడిని ఆదేశించారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఆ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతి బాధాకరం

**మొదటి పేజీ తరువాయి** విఆర్ఓలు ఓడరేవు వద్ద నుండి నాలుగు కిలోమీటర్ల, అటు నాలుగు కిలోమీటర్ల పరిధిలో పరిశీలించుటకు ముమ్మర తనిఖీలు చేసి ఈ రాత్రికల్లా మృతదేహాన్ని వెలుపలికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నవీన్, తహశీల్దార్ కె.గోపికృష్ణ, పోలీసు శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### రైతులకు అండగా నిలబడతాం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇమాం సాహెబ్

పొదిలి, మేజర్ న్యూస్ :రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సభ్యులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులను ఆదుకోకుండా ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మండలంలోని అగ్రహారం వద్ద వ్యవసాయ మార్కెట్ భవనానికి శంకుస్థాపన చేసి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి గాలికి వదిలేసారని విమర్శించారు. అలాగే రైతులను ఆదుకోకుండా వైసిపి ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేసిందంటూ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అండగా నిలబడి త్వరలో వ్యవసాయ మార్కెట్ భవనం నిర్మాణం చేపడతామని చెప్పారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బెల్ట్‌షాపులను నియంత్రించాలి

**నూతన ఎక్సైజ్ పాలసీని పక్కాగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో పూర్తి స్థాయిలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలను అరికట్టేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో సమావేశమై ఆ శాఖ ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో నాటు సారు తయారీ నిర్మూలనకు తీసుకున్న చర్యలు, బెల్ట్ షాపుల నిర్వాకులపై కేసుల నమోదు, నూతన ఎక్సైజ్ పాలసీ విధానం అమలు తదితర వివరాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం, వర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పూర్తి స్థాయిలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలను అరికట్టేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఐడి లిక్కర్ పీడిత గ్రామాల్లో నాటుసారా నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబంధిత రాయితీలను, పథకాలను వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హేమంత్ నాగరాజు, అసిస్టెంట్ కమీషనర్ విజయ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని ఎం.వేములపాడు గ్రామంలో సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యదర్శి నల్లూరి కాశమ్మ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై గ్రామస్తులకు అవగాహన కలిగించారు. స్వదేశీ ఉత్పత్తుల వాడకంపై వివరించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జిఎస్టి వల్ల నిత్యవసర వస్తు వులు, ఇతర యూనిట్స్ ఎంతగానో తగ్గా యని ప్రజలు దీనిని సద్వినియోగపర్చు కోవాలని కోరారు. అనంతరం గ్రామ సచివాలయంలో క్యూఆర్ కోడ్ ఆధారిత నూతన స్మార్ట్ రైస్ రేషన్ కార్డులను టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో మౌలాలి, వేములపాడు టిడిపి అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాసరావు, గ్రామ నాయకులు మండవ ఎల్లమంద, లక్ష్మణ్, మాధవరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మినీ బస్సు బోల్తా

- ఒకరి మృతి
- 19 మందికి గాయాలు







టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు రైస్ కాలేజీ సమీపంలో మినీ బస్సు బోల్తా పడి ఒకరు మృతి చెందగా 19 మందికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం చిత్తూరు జిల్లా పలమనేరు నుండి విద్యుత్ శాఖకు సంబంధించిన 20 మంది విజయవాడ బయలుదేరి వల్లూరు లోని రైస్ కాలేజీ సమీపంలో మినీ బస్సు డ్రైవర్ నిద్ర మత్తులో రోడ్డు సైడ్ ఉన్న కల్వర్టును గుద్ది ప్రక్కన ఉన్న కాలువలో పడిపోయినట్టు తెలిపారు. ఈ సంఘటనలో చిత్తూరు జిల్లా, గంగవరం మండలం, పత్తికొండ గ్రామానికి చెందిన కామటం చరణ్ కుమార్ (35) ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన చరణ్ కుమార్ పత్తికొండ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఉన్నారని తెలిపారు. మృతునికి భార్య నాలుగు సంవత్సరాల కుమార్తె ఉన్నట్లు తెలిపారు. మిగతా 19 మంది గాయాలైన వారిలో ఎస్ బాలసుబ్రమణ్యం, బొమ్మనాపల్లి బాలకృష్ణ, రవ్వల రాజేష్, తిమిదేలపాటి దినేష్, నంగిలి మహేష్, వలిగట్ల ప్రసాద్, సోహెల్, విరాజి గౌరీ శంకర్, గుండ్ల కట్టమంచి పృధ్వి, ఖాదర్ భాషా సికిందర్, ఆకుబోతు శ్రీనివాస్, నాయక్ సూరేపల్లి రామ్మోహన్ బాబు, ఎన్‌కె సురేంద్ర నాయుడు, గాటి మురుగేష్, ఆర్ఎం హరికుమార్, సి.అనిల్ కుమార్, మొగున పల్లి మురళి, నర్రాకుపెంద్రుడు, బస్ డ్రైవర్ కుషిని వినోదులకు గాయాలైనట్లు తెలిపారు. గాయాలైన వారిని వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఒంగోలు డీఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, ఎస్పై వి.నాగమల్లేశ్వరరావు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఈఈఎంటి 2026 రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ ప్రతిభా పరీక్ష నోటిఫికేషన్ విడుదల



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ అధికారిక అనుమతితో, ఎడ్యుకేషనల్ ఎపిఫని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న ఆన్‌లైన్ ప్రతిభా పరీక్ష నోటిఫికేషన్ సోమవారం కన్వీనర్ పుట్టం రాజు శ్రీరామచంద్ర మూర్తి, రాష్ట్ర కోఆర్డినేటర్ కె.వి. శ్రీనివాసరావు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యా సంచాలకులు విజయ రామరాజు అనుమతులు మంజూరు చేశారు. పరీక్షను డిసెంబర్ 2025 నెలలో రెండు దశల్లో ప్రిలిమినరీ మరియు మెయిన్స్ నిర్వహించనున్నారు. ఈ పరీక్షలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలలో 7వ మరియు 10వ తరగతి విద్యార్థులు ఉచితంగా పాల్గొనే వీలుంది. జిల్లా విద్యా అధికారులకు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయమని ఆదేశాలు జారీ అయ్యాయి. పరీక్షా షెడ్యూల్... అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చున్నారు. డిసెంబర్ 6 న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించి డిసెంబర్ 7న ఫలితాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 8 వ తేదీ నమోదు,డిసెంబర్ 27న మెయిన్స్ పరీక్ష, ఫైనల్ ఫలితాలు జనవరిలోనూ, ఫిబ్రవరి 1న బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు.



## రౌడీషీటర్లకు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని 15 మంది రౌడీ షీటర్స్‌ను సత్ప్రవర్తన కొరకు ఉలవపాడు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ టిశ్రీనివాసులు ఎదుట సోమవారం హాజరుపరిచారు. రౌడీషీటర్ వద్ద 6 నెలలు సత్ప్రవర్తన కొరకు లక్ష రూపాయలకు బాండ్ తీసుకొని బైండోవర్ చేయటం జరిగిందని, ఎవరైనా రౌడీ షీటర్స్ సత్ప్రవర్తన కలిగి ఉండకపోయిన,ప్రజాశాంతికి ఎటువంటి ఇబ్బంది కలిగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుం టామని,రౌడీ షీటర్స్ ఎవరైనా అక్రమ కార్యకలాపాలు చేసినట్లైతే ఆ రౌడీ షీటర్ సమాచారాన్ని తెలపాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడనని ఎస్ఐ కె.అంకమ్మ తెలిపారు.

## సూపర్ జిఎస్టీసేల్స్‌పై ప్రజలకు అవగాహన




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మండల పరిషత్ కార్యాలయలో సోమవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము జీఎస్టీ ధరలు తగ్గించిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజలకు ఎలక్ట్రానిక్ గూడ్స్, ఆటోమొబైలు, ఎలక్ట్రికల్ తదితర వస్తువులపై ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగిందని అయినా అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు, దుకాణదారులకు అవగాహన కల్పించడం జరిగింది. రోజువారి మనం ఉపయోగించే వస్తువులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం పేద, మధ్య తరగతి వర్గాలకు ఇది మంచి శుభ పరిణామని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ధరలను పరిశీలించి వస్తువులు కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాకు ఆరోగ్యం బాగోలేదు ఆదుకోండి

### టిడిపి పార్టీ సీనియర్ కార్యకర్త శరత్ చంద్రబోసు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు నివాసి సంఘపు శరత్ చంద్రబోసు సరైనయంగా తెలియపరుచునది నేను దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నాను, నన్ను ఆదుకోండి అని, టిడిపి పార్టీ పెద్దలను,శరత్ చంద్ర బోస్ వేడుకొనుచున్నాడు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982 నుండి టిడిపి పార్టీ క్రియాశీలకంగా వ్యవహరించానని, తన జీవితంలో పార్టీ పరంగా ఏ విధమైన గుర్తింపు రాలేదని,ఎప్పుడూ పార్టీ పరంగా సహాయం పొందలేదని, ప్రస్తుతం తాను అనారోగ్యంతో నిస్సహాయ స్థితిలో ఉన్నానుగనుక ఈ విధంగా అడగవలసి వచ్చిందని బోసు అన్నారు. తనకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవని, వాపోయారు. స్థానిక పార్టీ నాయకులు తన పరిస్థితిని గమనించి ఆదుకోవాలని ఆయన కోరారు.



## క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన సదస్సు

మార్టూరు, మేజర్‌న్యూస్: క్యాన్సర్, సిపిఆర్ అవగాహన కార్యక్రమం సందర్భంగా మార్టూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు ప్రముఖ గవర్నమెంట్ డాక్టర్లచే 100 మంది ప్రజలు పాల్గొన్నారు. ఒక మనిషికి ఆరోగ్యం బాగా లేక పడిపోయినప్పుడు ఎలా సిపిఆర్ అందించాలి అనే దానిపై ఫోటో ప్రింట్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం బ్లడ్ టెస్ట్‌లు చేపించుకోవడం ద్వారా ముందుగానే క్యాన్సర్ ను గుర్తించినట్లయితే చాలా త్వరగా రికవరీ అవడానికి ఎక్కువ అవకాశం ఉన్నదన్నారు. ఆనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరికి జామ మరియు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు రొటీరియన్ డాక్టర్ భాను చంద్ర నాయుడు, డాక్టర్ కిషోర్ కుమార్, సూపరింటెండెంట్, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని జాండ్రపేటలో పేకాట శిబిరంపై సీఐ సుబ్బారావు ఎస్సై రాజ్యలక్ష్మి సోమవారం మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.23,500లను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక, చట్ట విరుద్ధ కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేయాలి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ పంపిణీలో అక్రమాలను అవినీతిని అరికట్టేందుకు రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీని మండలంలో రెవెన్యూ సిబ్బంది డీలర్లు త్వరితగతిన పూర్తిచేయాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ వాడా మనోహరరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి రేషన్ డీలర్లకు స్మార్ట్ కార్డుల పంపిణీపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో రేషన్ షాపుల పరిధిలో రెవెన్యూ సిబ్బంది డీలర్లు రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేసి నమోదు చేయాలని అదేవిధంగా రేషన్ పంపిణీని సకాలంలో సక్రమంగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అంతేకాకుండా స్మార్ట్ కార్డుల వలన రేషన్ పంపిణీలో అక్రమాలు బహిర్గతం అవుతాయని డీలర్లు తగుజాగ్రత్తలు తీసుకుని రేషన్ పంపిణీ చేయాలని ఎవరైనా అక్రమాలకు అవినీతికి పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని డీలర్లు బాధ్యతగా జాగ్రత్తలు తీసుకుని రేషన్ పంపిణీ చేయాలని స్మార్ట్ కార్డులను త్వరితగతిన లబ్ధిదారులకు అందజేయాలని సూచించి స్మార్ట్ కార్డులపై అవగాహన కల్పించారు. ఈకార్యక్ర మంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోహర్ రెడ్డి, రీసర్వే డిటి గంగిరెడ్డి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సకాలంలో రాని ఆర్టీసీ బస్సులు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ధూళిపూడి పరిసర ప్రాంతాల ప్రయాణీకులకు ఉన్న రెండు ఆర్టీసీ బస్‌లు సకాలంలో రాకపోవటంలో ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారు. రేపల్లె-విజయవాడ, రేపల్లె-గుంటూరు వెళ్ళే ప్రయాణీకులు ఈ బస్‌లు సక్రమంగా నడపకపోవటంతో అవస్తలు పడుతున్నామంటూ రేపల్లె ఆర్టీసీ డిపో మేనేజరుకు వినతి పత్రం అందజేశారు. సకాలంలో రాని బస్‌లతో పమిడిమర్రు, కొలగానివారిపాలెం, ధూళిపూడి, జిల్లేపల్లి, పెద్దవరం, ఆళ్ళవారిపాలెం గ్రామాలకు చెందిన ప్రయాణీకుల అవస్తలు అంతా ఇంత కాదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు సరైన సమయాల్లో బస్‌లు నడపాలని వారు కోరారు.

## ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యాన్ని అరికట్టాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలా మార్చి, రాష్ట్రమంతా సరఫరా చేస్తూ, అధికార తెలుగుదేం పార్టీ నాయకులు కుటమిప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. సోమవారం మద్యం విధానాలకు వ్యతిరేకంగా విశాఖపట్నం జిల్లాలోని గాజువాక, విశాఖ వెస్ట్ నియోజకవర్గాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గాజువాక సమన్వయకర్త దేవన్ రెడ్డి, మల్లా విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్‌సీపీ నకిలీ మద్యం పై రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కల్తీ మద్యం వల్ల రాష్ట్రంలో 421 మంది చనిపోయారని తెలిపారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాప్‌ల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్ద వారున్నా అరెస్టు చేయాలని నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని నకిలీ కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తైనాల విజయ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# నిర్ణీత గడువులో అర్జీలను పరిష్కరించాలి



## 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలను నిర్ణీత గడువు లోపు చిత్తశుద్ధితో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ శ్రీమతి కళావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, పార్థసారథి, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులు మరలా రీఓపెన్ కాకుండా నిర్ణీత గడువు లోపు చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకంతో ప్రజలు మన దగ్గరకు వస్తారని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి నిలబెట్టుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కారం కావాలని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేయడం వలన అర్జీలు పెండింగ్ ఉండబోవని చెప్పారు. పరిష్కారం అయిన వినతుల పట్ల అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరచాలని, ఆ దిశగా చర్యలు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన దామచర్ల

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగోలు గ్రామంలో జంధ్యాల రామయ్య కుటుంబంలో జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులను కొండెపి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు వధూవరులను సోమవారం ఆశీర్వదించారు. వీరి వెంట గ్రామ టిడిపి నాయకులు పి.కోటేశ్వరరావు, కొమ్మలపాటి కృష్ణ, ఆర్.నాగేశ్వర రావు, ఏ.రమేష్ రెడ్డి, మునలయ్య, నరేంద్ర వధూవరులను ఆశీర్వదించారు.

## 'గ్లోబల్ హ్యాండ్ వాష్' డే అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం, యూనిసెఫ్, విజయ వాణి చారిటబుల్ ఫౌండేషన్ సంయుక్తంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ప్రాధాన్యతను వివరిస్తూ ముద్రించినటువంటి గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను కూడా పాటించాలని, అందులో భాగంగా భోజనానికి ముందుగా తరువాత సూచించిన ప్రకారం ఏడు మార్గాల ద్వారా చేతులు శుభ్రంగా కడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డి. ఆర్‌డిఓ ఓబులేష్, జిల్లా విద్యాధికారి కిరణ్ కుమార్, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉమన్ చైల్డ్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ, విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ టి. రంగారావు, వాష్ ప్రోగ్రాం ప్రతినిధి కె. మరియు బాబు పాల్గొన్నారు.

# హృదయ శ్వాసకోశ పునర్జీవనంపై ప్రజల్లో అవగాహన పెరగాలి

## 'మీకోసం' సమావేశ మందిరంలో అవగాహన కల్పించిన వైద్యశాఖాధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్:ప్రకాశం భవనంలోని మీకోసం జరిగే సమయంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుండె పోటుకు గురైన వ్యక్తికి ప్రథమ చికిత్స ఎలా చేయాలని అవగాహన కల్పించారు. హృదయ శ్వాస కోశ పునర్జీవనానికి తీసుకోవాల్సిన పలు సూచనలు, సలహాలు కళ్ళకు కట్టినట్లు చూపించారు. డిసిహెచ్ఎస్ కార్యాలయ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎస్.సూరిబాబుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాణాలను కాపాడడంలో సకాలంలో కార్డియో




పల్మనరీ పునర్జీవనం ప్రాముఖ్యత అందరూ తెలుసుకోవాల న్నారు. అపస్మారకస్థితిలో పడిపోయిన వ్యక్తికి అత్యవసర ప్రాథమిక చికిత్స అందించాలని సూచించారు. రోగి చుటుపక్కల గుంపులుగా లేకుండా రోగికి గాలి వచ్చు విధంగా చూసుకోవాలని, తదుపరి వెంటనే 108 వాహనానికి కాల్ చేసి ఆసుపత్రికి తీసుకెళ్లాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రంలో అన్నిశాఖల జిల్లా అధికారులు డాక్టర్ హేమంత్, యన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ కోఆర్డినేటర్ డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, రెడ్ క్రాస్, సెర్ప్ సిఇఓ శ్రీమనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగుడిపాడులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు దొడ్డ శేషాద్రి, దొడ్డ రాజాబాబు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ స్మార్ట్‌కార్డులు వీఆర్వో సచివాలయ సిబ్బందితో గ్రామంలో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. తెలుగుదేశం నాయకులు దొడ్డ శేషాద్రి మాట్లాడుతూ ఇవి పంపిణీ చేసేటప్పుడు ఆ కుటుంబ సభ్యుల ఓటిపి, వేలిముద్ర, ఐ రిస్క్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ వారం రోజుల్లో పంపిణీ తరువాత ఎవరైనా కుటుంబ సభ్యులు అందుకోకపోతే అక్టోబర్ ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆయా డీలర్ల షాపులు వద్ద అందించడం జరుగుతుంది. ఇక్కడ కూడా ఏ కుటుంబ సభ్యులైన మిగిలి ఉంటే మరల సచివాలయ సిబ్బంది దగ్గరికి వెళ్లి తీసుకోవలసిందిగా దొడ్డ శేషాద్రి తెలిపారు. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా ఎటువంటి అవకతవకలు జరగవు. దీనిలో ఉన్న క్యూ ఆర్ కోడ్ ద్వారా కుటుంబ సభ్యులు వివరాలు తెలుస్తాయి. ఇస్మార్ట్ కార్డులు అనేవి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడం జరుగుతుంది. ఈ స్మార్ట్ కార్డులతో కుటుంబ సభ్యులకు వివరాలు క్యూఆర్ కోడ్ లో నిక్షేపం చేయడం జరిగింది. తద్వారా రేషన్ పొందడానికి సులువు మార్గం ఏర్పడిందన్నారు. ఈ కార్డులు మొత్తంగా చూసుకుంటే ఈనెల 25వ తేదీ నుంచి సెప్టెంబర్ చివరివరకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపునేని రమణబాబు, కామేపల్లి కృష్ణమూర్తి, అయినా ఆంజనేయులు, వడ్డే రాధాకృష్ణ, వీఆర్వో నాగేశ్వరరావు, వీఆర్ఏ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో అక్రమాలకు చెక్

## 4వ డివిజన్‌లో స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన పఠాన్ హనీఫ్‌ఖాన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫ రాల వ్యవస్థలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా పేద ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించాలన్న సదుద్దేశంతో ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు పఠాన్ హనీఫ్‌ఖాన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక 4వ, డివిజన్ ఇస్లాంపేటలో డివిజన్ అధ్యక్షులు షేక్ అల్లాబక్షు ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హనీఫ్‌ఖాన్ మాట్లాడుతూ రేషన్ కార్డులో స్థానంలో క్యూ.ఆర్. కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పౌరసరఫరాల వ్యవస్థలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ప్రజలకు రేషన్ అందించాలన్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. తెదేపా పాలనలోనే ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు హయాంలో పేద వర్గాల ఆర్థిక అభ్యున్నతి జరిగిందని హనీఫ్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మస్తాన్ (బాబా), మార్నేని వెంకట మోహన్ రావు (చిన్నా), కాలేషా, అబ్దుల్లా పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బెల్లంకొండ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ నాయుడు

పొదిలి, మేజర్ న్యూస్: బెల్లంకొండ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు కి,బుద్ద చంద్రశేఖర్, సిఈవో, ఏ ఐ సి టి ఈ-న్యూ ఢిల్లీ మరియు ప్రొఫెసర్ విజయ భాస్కర్ , వైస్ చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌ల చేతుల మీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నారపు శెట్టి నాయుడుని బెల్లంకొండ కాలేజీ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాస్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, వీరిశెట్టి కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొని అభినందించారు.



సూర్య
www.suryaa.com



# తీరం ఒడ్డుకు కొట్టుకువచ్చిన గౌతమ్ మృతదేహం

- ఘటనపై తీరంలో కలెక్టర్ వినోద్‌కుమార్
- షారోను మృతదేహం కోసం గాలింపు చర్యలు

చీరాల, మేజర్‌న్యూస్: వాడరేవు సముద్ర తీరంలో ఐదుగురు విద్యార్థులు గల్లంతయి ముగ్గురు మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే గల్లంతయిన మరో ఇద్దరు విద్యార్థుల మృతదేహాలు కోసం ఆదివారం రాత్రి అంతా పోలీసులు రెవెన్యూ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఘటన పై స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదివారం అర్ధరాత్రి వాడరేవు తీరంకుని చేరుకుని ప్రమాద ఘటనపై ఆరా తీశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాడరేవు



తీరంలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థులు గల్లంతైయిన సంఘటన తీవ్రంగా కలచి వేసిందని బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న ఆయన పోలీస్, రెవిన్యూ, రెస్క్యూటీమ్ లను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమరావతి వీటీ యూనివర్సిటీ లో ఎంటెక్, బీటెక్ విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులు శ్రీ సాకేత్ (19)సాయి (మణిదీప్ (18)జీవన్ సాత్విక్ (20)లు వాడరేవు తీరంలో స్నానం చేస్తూ అలాల తాకిడి నీటిలో కొట్టుకుపోయి మృతి చెందడం జరిగిందని అన్నారు. మరో ఇద్దరు కోసం గాలింపు చర్యలు చేస్తున్నామన్నారు. మృదేహాలను బయటికి తెచ్చేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పదవ తరగతి విద్యార్థి గౌతమ్ కృష్ణ ప్రసాద్ (15) మృతదేహం తీరం వద్దకు కొట్టుకు వచ్చింది. దింతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. కాగా బీటెక్ విద్యార్థి షారోను మృతదేహం కోసం రెవెన్యూ, పోలీసులు అధికారులు తీరంలో గాలిస్తున్నారు.



## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

దర్శి, మేజర్‌న్యూస్: దొనకొండ మండలములోని మద్యం షాపులును,అనుమానిత ప్రదేశాలలో కల్తీ మద్యం, నకిలీ మద్యం గురించి విస్తృత ముగా తనిఖీలు చేయడం జరిగింది గత 11 నెలల కాలములో ఇప్పటివరకు 118 బెల్ట్ షాపు కేసులు నమోదు చేసినట్లు ఈ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలమేరకే మద్యం షాపుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత 11 నెలల కాలంలో బెల్టు షాపులు పై దాడులు చేసి సుమారు 118 బెల్టు షాపు కేసులు నమోదు చేసి 119 మంది వ్యక్తుల పై కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. సుమారు 1290 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అదేవిధంగా బ బహిరంగప్రదేశాలలో మద్యం తాగుతున్న వ్యక్తులపై దాడులు చేసి 29 కేసులు నమోదు చేయడం జరిగినది. 117 మంది ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడము జరిగినదని సిఐ శ్రీనివాసరావు తెలిపారు. దాడులలో దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావు, దర్శి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వి.ఆర్.సత్యనారాయణ రావు, యూసఫ్ షరీఫ్ దర్శి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఎస్. శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సమయపాలన పాటించి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని, విద్యార్థులకు మంచి బోధన చేసి ఉత్తమ పౌరులుగా చర్చిదిద్దాలని ఎంఈఓ 1 షేక్ కాలేషావలి ఉపాధ్యాయులకు సూచించారు. వివిధ మండలాల నుండి ముండ్లమూరు మండలానికి 20 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులుగా రావడం జరిగిందని వారికి సోమవారం జాయినింగ్ రిపోర్టులు అందజేయడం జరిగింది. ముండ్లమూరు మండలం నుండి ఏడుగురు ఉపాధ్యాయులు వివిధ మండలాలకు బదిలీ కాగా వారికి బదిలీ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి: ఎన్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కుటుంబ సాధికారిక సారదులు కెఎస్‌ఎస్ సభ్యులతో గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా కొండయ్య అధ్యక్షతన మీటింగ్ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి గారు పాల్గొని కెఎస్‌ఎస్ సభ్యులకు శిక్షణ, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించితెలియజేయడం జరిగింది, కుటుంబ సాధికార సారధులు 60 ఓటర్స్ ఇండ్లకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని గ్రామ పార్టీ లేక మండల పార్టీ లేక శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకు రావలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ కన్వీనర్ గాయం తిరుపతిరెడ్డి, మండలం ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య కొండాపురెడ్డి రమణారెడ్డి టీడీపీ నాయకులు కూరకు వెంకట్ లింగంగుంట్ల గ్రామపార్టీ అధ్యక్షులు బుచి కోటిరెడ్డి ముప్పా రాజేంద్ర బాలగురవయ్య బొల్లం ఏడుకొండలు సుంకిశాల కృపయ్య రమేష్ పొలిచర్ల పెద్ద మస్తాన్ బొల్లం బాలచెన్నయ్య పెద్ది రమేష్ పొదిలి తిరుపతయ్య చికటి వెంకట వెంకటసుబ్బయ్య సుమిత్ర తిరుపతిరెడ్డి గాయంసుబ్బారెడ్డి, సఫీర్, మహిళా సోదరి మణులు తదితర తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎక్కడికక్కడే నిలిచిపోతున్న వర్షం నీరు

- అధికారుల చర్యలు శూన్యం
- జల దిగ్బంధంలో ఆల్లూరు మండేవారిపాలెం
- ప్రతిసారి ఇదేవిధంగా ఇబ్బందులకు గురవుతున్న గ్రామప్రజలు
- అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో సోమవారం కురిసిన వర్షానికి ఎక్కడికక్కడే నీరు నిలిచిపోయింది. వర్షం అంటే ప్రజలు వణికిపోతున్నారు. భారీ వర్షం గ్రామంలో పడితే ముంపు తీవ్రత మరింత పెరుగుతుంది. గతంలో ఇలాంటి అనుభవాలు ఎదురైన జల సంరక్షణలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోయారు. రోడ్లపై నీరు నిలిచిపోవడం, దోమలు, రోగాలు, రాకపోకలకు అంతరాయం వంటి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. రోడ్లు, కాలువలు సరిగా లేనందున పూడిక తీయకపోవడం వల్ల రోడ్లపై నీరు నిలిచిపోయి, దుర్గంధం వ్యాపించి, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కురిసిన వర్షం వల్ల రవాణాకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అనే గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




## జీఎస్టీ సేల్స్‌పై ప్రజలకు అవగాహన

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అధికా రులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బం దికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము జీఎస్టీ ధరలు తగ్గించిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజలకు ఎలక్ట్రానిక్ గూడ్స్, ఆటోమొబైలు, ఎలక్ట్రికల్ తదితర వస్తువులపై ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగిందని అయినా అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు, దుకాణదారులకు అవగా హన కల్పించడం జరిగింది. కార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, అధికారులు, మండల పరి షత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 15 నుంచి మాలదారులకు సద్ది

మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనే పడమట బజారు నందు గల శ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివార్ల దేవస్థానం నందు, దాతల సహకాం ముతో అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, శివ స్వాములకు, వివిధ మాల ధారణ స్వాములందరికీ, తేది15 నుండి 25 వరకు మండల దీక్షా కాలము మధ్యా హ్నం 12 గంటల నుండి సద్ది కార్యక్రమం ఏర్పాటు చేశా రని దేవస్థాన కమిటీ చైర్మన్, సకల ఆంజనేయులు తెలియ జేశారు.

# కల్తీ మద్యాన్ని అరికట్టాలి: మాజీ ఎమ్మెల్యే కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలా మార్చి, రాష్ట్రమంతా సరఫరా చేస్తూ, అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు కుటమిప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు అన్నారు. సోమవారం మద్యం విధానాలకు వ్యతిరేకంగా విశాఖపట్నం జిల్లాలోని గాజువాక, విశాఖ వెస్ట్ నియోజకవర్గాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గాజువాక సమన్వయకర్త దేవన్ రెడ్డి, మల్లా విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిగా మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్‌సీపీ




నకిలీ మద్యం పై రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కల్తీ మద్యం వల్ల రాష్ట్రంలో 421 మంది చనిపోయారని తెలిపారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్‌షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బార్లు, బెల్టుషాప్‌ల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేసి, దీని వెనక ఎంత పెద్ద వారున్నా అరెస్టు చేయాలని నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిగేలా చూడాలని నకిలీ కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వైన్‌షాప్‌ల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి, అనర్హులను తొలగించాలని మద్యం షాప్‌లను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలని, మద్యం విక్రయ వేళలు కూడా తగ్గించాలని బడులు, గుడులు, పబ్లిక్ ప్లేస్‌ల్లో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌లు, బార్ల లైసెన్సులు రద్దు చేయాలని కదిరి బాబూరావు డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి హయంలో కల్తీ మద్యం అనేది లేకుండా స్వచ్ఛమైన మద్యం ప్రభుత్వమే సరఫరా చేసి బెల్టు షాపులు లేకుండా చేశారని అన్నారు. అనంతరం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు స్థానిక నాయకులతో కలిసి కదిరి బాబూరావు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తైనాల విజయ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.